

● తాళం వేసి ఉన్ననిరీక్షణ గదులు

● ఉట్నూర్ ఆసుపత్రిలో గర్భిణుల కోసం నిర్మించిన నిరీక్షణ గదులు



● నిరీక్షణ గదుల వద్ద చెత్తపడి ఉన్న దృశ్యం

అలంకారప్రాయంగా.. నిరీక్షణ గదులు

- ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంత ఆసుపత్రుల్లో సుఖ ప్రసవాల కోసం నిరీక్షణ గదుల ఏర్పాటు
- జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా నిధుల కేటాయింపు
- ఉట్నూర్, జైనూర్, ఆసిఫాబాద్, మంచిర్యాల ఆసుపత్రలలో గదులు
- ఒక్కోచోట మొత్తం 12 బెడ్స్ ఏర్పాటు
- గర్భిణులను గుర్తించడంలో విఫలమవుతున్న అధికారులు, సిబ్బంది
- క్షయ వ్యాధి క్లినిక్‌గా మారిన మంచిర్యాలలోని నిరీక్షణ గదులు
- ఉట్నూర్‌లో ముందుకు సాగని మాతా శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏజెన్సీ ప్రాంత వాసుల గంపెడు ఆశలు

ఉట్నూర్, ఆగస్టు 18: ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన గర్భిణులు ప్రసవ సమయంలో మూడు రోజుల ముందుగా నిరీక్షణ గదులకు చేరి సుఖ ప్రసవాలు జరుపుకోవాలని భావించి నిర్మించిన నిరీక్షణ గదులు అలంకారప్రాయంగా మారాయి. దశాబ్దం కంటే ముందు ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా పని చేసిన సౌరబ్‌గౌర్ సూచన మేరకు ప్రభుత్వం జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా నిధులు కేటాయించి ఉమ్మడి జిల్లాలోని ఉట్నూర్, జైనూర్, ఆసిఫాబాద్, మంచిర్యాల ఆసుపత్రల వద్ద నిరీక్షణ గదులను నిర్మించారు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మహిళల నిరీక్షణ గదులలో ఒక్కొక్క చొట 12 బెడ్స్ ఏర్పాటు చేశారు.

వైద్య సిబ్బంది విఫలం

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పని చేస్తున్న ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ముందుగా గర్భిణుల ప్రసవ తేదీలను గుర్తించి వారిని ఆశ వర్కర్ల ద్వారా ఆయా కేంద్రాలలో ఉన్న ప్రసవ నిరీక్షణ గదులకు పంపించాల్సి ఉంది. కానీ ఈ మేరకు ఆశా వర్కర్లు గాని, ఏఎన్ఎంలు గాని ఏమాత్రం పట్టించుకోక పోతుం డడంతో గ్రామీణ మహిళలు పురిటినొప్పుల సమయంలో 108 అంబులెన్స్‌లకు ఫోన్ చేసి ఆసుపత్రులకు చేరేలోపు మార్గమధ్యలోనే అంబులెన్స్‌లలో ప్రసవాలు అవుతున్నాయి. దీనికి నిదర్శనం ఉమ్మడి జిల్లాలో ఏదో ఒకచోట అంబులెన్స్‌లో ప్రసవాలు అనే సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. అయితే, నిరీక్షణ గదులకు చేరే గర్భిణుల వెంట వచ్చే వారికి ప్రభుత్వం రోజుకు రూ.200 చెల్లించడంతో పాటు గర్భిణులను తీసుకువచ్చిన ఆశా వర్కర్లకు సైతం రూ.100 ప్రోత్సాహం అందిస్తుంది. అయినప్పటికీ ఈ మేరకు వైద్య సిబ్బంది అంతగా పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. గత శనివారం సాయంత్రం నార్నూర్ మండలం ఏంపల్లికి చెందిన దుర్గబాయి పురిటినొప్పులతో నార్నూర్ మండల కేంద్రంలోని ఆసుపత్రికి రాగా.. అక్కడ సిబ్బంది ఆమెను ఉట్నూర్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. 108 అంబులెన్స్‌లో ఉట్నూర్ ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా.. మగ శిశువు రక్తహీనతతో పుట్టడంతో మృతి చెందాడు. కాగా, తల్లి దుర్గాబాయిని ఉట్నూర్ ఆసుపత్రిలో చేర్పించగా.. ఇక్కడ సిబ్బంది ప్రాథమిక చికిత్సలు అందించిన అనంతరం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు రెఫర్ చేశారు.




● గత శనివారం 108 అంబులెన్స్‌లో మగ శిశువుకు జన్మనిచ్చిన దుర్గాబాయి

క్షయ క్లినిక్‌గా గదులు

జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్మించిన ప్రసవ నిరీక్షణ గదులు క్షయ క్లినిక్‌గా మారాయి. మంచిర్యాల జిల్లా కేంద్రం అయిన తర్వాత క్షయ వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీబీ క్లినిక్‌ను బర్త్ వెయిటింగ్ రూమ్‌లో ఏర్పాటు చేయ గా.. మహిళలకు నిరీక్షణ గదులు లేకుండా పోయాయి. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఆసుపత్రిలో ఉన్న నిరీక్షన గదులు పట్టించుకునే వారు లేక శుభ్రత కూడా లేకుండా పోయాయి. జైనూర్ మండల కేంద్రంలోని ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నిరీక్షణ గదులు సిబ్బందికి నివాసగృహాలుగా మారాయి. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన నిరీక్షణ గదులు సైతం మహిళలకు ఉపయోగపడడం లేదని తెలుస్తుంది.

రూ.17 కోట్ల నిధులు వెనక్కి

ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలోని గర్భిణులు, బాలింతల సంరక్షణ కోసం ఉట్నూర్ కేంద్రంగా రూ.17 కోట్ల వ్యయంతో మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం నిర్మించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018లో నిర్ణయించింది. ఉట్నూర్ ఆసుపత్రి సమీపంలోని పండ్ల తోటలో ఉద్యానవనంలో ఐదు ఎకరాల భూమిని కూడా జిల్లా అధికారులు ఎంపిక చేశారు. అయితే, ప్రభుత్వం తిరిగి రూ.17 కోట్ల నిధులు వెనక్కి వెళ్లడంతో మాతాశిశు ఆరోగ్య కేంద్రం మంజూరు ఎండమావిగా మారింది. మూడు నెలల గర్భిణీ సమయం నుంచి 9 నెలల పాటు పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా మహిళలు సుఖ ప్రసవాలు జరిగే అవకాశాలు ఉండగా.. ఏజెన్సీ ప్రాంతాల్లో మహిళలకు సరైన పౌష్టిక ఆహారం అందుబాటులో లేకపోవడంతో ప్రసవ సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా, ప్రజాపాలన ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అయినా మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్ర నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. అదే విధంగా ఉట్నూర్, జైనూర్, ఆసిఫాబాద్, మంచిర్యాల ఆసుపత్రుల వద్ద నిర్మించిన నిరీక్షణ గదులు నిరుపయోగంగా ఉంచకుండా.. పని చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



ఏజెన్సీ ప్రాంత ప్రజలను ప్రభుత్వం పట్టించుకోవాలి

: పుర్క బాపురావు, తుడందెబ్బ జిల్లా అధ్యక్షుడు, ఆదిలాబాద్



ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్నే గర్భిణులు, బాలింతలు మృతి చెందకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఉట్నూర్‌కు మంజూరైన మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే నిర్మించాలి. ఉమ్మడి జిల్లాలోని ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నిరీక్షణ గదులను పునరుద్ధరించి ప్రసవం కంటే మూడు రోజుల ముందే గర్భిణీలను నిరీక్షణ గదులకు తరలించి సుఖ ప్రసవాలు జరిగేలా చూడాలి.

సంక్షిప్త సమాచారం



మాట్లాడుతున్న న్యాయాధికారి హుస్సేన్

విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

భోథ్, ఆగస్టు 18: ప్రతీ ఏడాది చదువుల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు గాను వినాయకరావు ట్రస్ట్ వారు అందించే ప్రోత్సాహం అభినందనీయమని మేజిస్ట్రేట్ బి.హుస్సేన్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి నగదు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించిన ఏడుగురు విద్యార్థులకు రూ.ఏడు వేలు, రూ.ఐదు వేల చొప్పున అందించడం వల్ల విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నిలిపినట్లు అవుతుందన్నారు. వినాయకరావు మెమోరియల్ ట్రస్ట్ వారు చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు వామన్‌రావు దేశ్‌పాండే, కార్యదర్శి అంబాదాస్, న్యాయవాదులు మోహన్‌రావు,చ సుభాష్, పి.శంకర్, ఆడేపు హరీష్, రాములు, ప్రధానోపాధ్యాయులు పోశెట్టి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుణమాఫీపై ఆందోళన వద్దు

● మాజీ జడ్పీటీసీ గణేష్‌రెడ్డి

తలమడుగు, ఆగస్టు 18: ప్రభుత్వం ప్రకటించిన రూ.రెండు లక్షల రుణమాఫీపై రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతీ ఒక్కరికి ఈనెల చివరి కల్లా రుణమాఫీ వర్తిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దేవాపూర్ గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గోక గణేష్ రెడ్డిని కల్యాణలక్ష్మీ రాజేశ్వర్ వెంకన్న యాదవ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు రమేష్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, గ్రామస్థులు తిరుపతి, వెంకన్న, నర్సింలు, లచ్చన్న, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

మా బడి ఇలా.. చదివేది ఎలా?!

భీంపూర్, ఆగస్టు 18: వర్షాకాలంలో బడిలో పగుళ్ల తేలి వర్షపునీరు తరగతి గదుల్లోకి వస్తుందని భగవాన్‌పూర్ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పుడు ఎప్పుడో కాంట్రాక్టర్ బడి భవనం ఇంత సమర్థవంతంగా నిర్మించడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని, భయంగానే పిల్లలను బడికి పంపిస్తున్నామని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం వాపోతున్నారు. కాగా ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిపామని ఉపాధ్యాయుడు పేర్కన్నారు.



భగవాన్‌పూర్ పాఠశాలలో పగుళ్ల తేలి వర్షపు నీరు వస్తున్న దృశ్యం

రైతు హక్కుల కోసం పోరాడిన పాపన్నగౌడ్

● జిల్లా కలెక్టర్ రాజార్షిషా ● బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి వేడుకలు ● పాల్గొన్న జిల్లా అధికారులు, నాయకులు

ఆదిలాబాద్ అర్బన్, ఆగస్టు 18: రైతుల హక్కుల కోసం భూస్వాములు, నిజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని జిల్లా కలెక్టర్ రాజార్షిషా అన్నారు. ఆదివారం బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదుట గల పాపన్నగౌడ్ విగ్రహం వద్ద అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించారు. కలెక్టర్ రాజార్షిషాతో పాటు మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ ముఖ్య అతిథులుగా హాజరై సర్దార్ పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజార్షిషా మాట్లాడుతూ భూస్వాముల నుంచి రైతులను కాపాడడం కోసం సర్దార్‌పాన్నగౌడ్ చేసిన పోరాటం మరిచి పోలేనిద న్నారు. అందరు సమానంగా ఉండాలనే నినాదంతో ఉద్యమించారని గుర్తు చేశారు. నేడు ప్రభుత్వం కూడా రైతును రాజు చేయడానికి రుణమాఫీ చేసిందన్నారు. అధికారులు కూడా ప్రజల కష్టాలను తెలుసుకుంటు వాటిని పరిష్కరించేలా చూడాలన్నారు.అనంతరం మున్సిపల్ చైర్మన్‌జోగుప్రేమేందర్ మాట్లాడుతూ బహుజనులను ఏకం చేసి అగ్రకులం,పెత్తందారులకు వ్యతిరేకంగా పాపన్నగౌడ్ ప్రజలను చైతన్యవంతులను చేశారని మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ అన్నారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకొని బహుజనులు వారి హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి రాజలింగు, అదనపు ఎస్పీ సురేందర్, డీఎస్పీ జీవన్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుచిక్కాలదత్తు, కలాల శ్రీనివాస్,గౌడ సంఘం నాయకులునర్సాగౌడ్,శంకర్‌గౌడ్ చరణ్‌గౌడ్, నాగన్న గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, స్థానిక కౌన్సిలర్ వెనుగంటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

● సమాజ స్థాపన కోసం పోరాడిన వీరుడు : కంది

ఆదిలాబాద్ అర్బన్: సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ అని ఆదిలాబాద్ అసెంబ్లి నియోజక వర్గ ఇన్‌చార్జీ కందిశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్374వ జయంతి వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని ఆయన విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కులం, మతం, జాతి విభేధాలు లేకుండా అంతరాలు లేని సమాజ స్థాపన కోసం పోరాడిన వీరుడన్నారు. రాజకీయ, సామాజిక సమానత్వం కోసం ఆయన కృషి చరిత్రలో నిలిచి పోతుందని, ఆనాడు జమీందార్లు, జాగీర్ధార్ల ఆరాచకాలను సహించలేక కత్తి పట్టారన్నారు. కులమతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనేది ఆయన కోరికఇ, బహుజనవాదంతో కూడిన ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపుని చ్చారు. ఇందులో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కౌన్సిలర్ కలాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిమ్మా సంతోష్, ఎంఏ. షకీల్, డేరా కృష్ణారెడ్డి, బండి దేవిదాస్‌చారి, సుధాకర్ గౌడ్, మహమ్మద్ రఫిక్, తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌లో సర్దార్ పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

ఉట్నూర్‌లో ఘనంగా పాపన్నగౌడ్ జయంతి

ఉట్నూర్: మండలకేంద్రంలోని ఎన్టీఆర్‌చౌరస్తాలో సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ జయంతి కార్యక్రమాన్ని గౌడజన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రాజకీయ పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు పాల్గొని మాట్లాడారు.ముందుగా సర్దార్‌సర్వాయిపాపన్నగౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు. ఈ



పట్టణంలో పాల్గొన్న గౌడ సంఘం నాయకులు, ప్రజలు



..నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఉట్నూర్‌లో పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఆదిలాబాద్ జిల్లా అంటేనే దట్టమైన అడవులు, పచ్చని పంట పొలాలు, పరవళ్ల తొక్కె జలపాతాల సవ్వడి, పశు సంపద, వన్య ప్రాణులు ఉన్న అందమైన జిల్లా. ఆయా రుతువులలో ఎన్నో సందర్భాలలో ప్రకృతి అందాలు, జీవన చిత్రాలు కనువిందు చేస్తుంటాయి. వాటి ప్రతిబింబాలే ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ సందర్భాంగా 'ఆంధ్రజ్యోతి' కెమెరాకు చిక్కిన మరుపురాని దృశ్యాలలో మచ్చుకు కొన్ని.. (- ఫొటోగ్రాపర్, ఆదిలాబాద్)



పరవళ్లు పెడుతున్న కుంటాల



వర్షం పడడంతో గొడుగెనుక గొడుగులో వెళ్తున్న విద్యార్థులు




అందమైన సాయంవేళ చిన్నారుల కోలాహలం






పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 18: సీజనల్ వ్యాధుల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ కృష్ణ సూచించారు. ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని 33వ వార్డులో డెంగ్యూ పాజిటివ్ నమోదు కావడంతో ఆదివారం వార్డులో డ్రై డే నిర్వహించి నివారణ చర్యలు చేపట్టారు. నిల్వ ఉన్న నీటిని తొలగించి దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇంటి పరిసరాల్లో వృద్ధి చెందుతున్న దోమల కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు.







రుణమాఫీ చేసేంత వరకూ నిలదీయాలి

● బీఆర్‌ఎస్ రైతు జిల్లా సమన్వయ అధ్యక్షుడు రోకండ్ల రమేష్

ఆదిలాబాద్ అర్బన్, ఆగస్టు 18: సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ చేసేంత వరకూ కాంగ్రెస్ నాయకులను గ్రామగ్రామాన ప్రజలు, రైతులు నిలదీయాలని బీఆర్ఎస్ రైతు జిల్లా సమన్వయ అధ్యక్షుడు రోకండ్ల రమేష్ కోరారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు పూర్తి స్థాయిలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ల ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు కొనసాగిస్తామన్నారు.





'గంజాయి రహిత సమాజమే లక్ష్యం'

ఇంద్రవెల్లి, ఆగస్టు 18: గంజాయి రహిత సమాజం లక్ష్యంగా అందరూ కృషి చేయాలని ఉట్నూర్ సీఐ మొగిలి సూచించారు. మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యల్లో భాగంగా ఆదివారం మండలంలోని ధర్మాసాగర్ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానంగా గంజాయి సాగు చేసిన, విక్రయించినా, రవాణాకు పాల్పడితే తీవ్రమైన శిక్షలు అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజలు గంజాయి, డ్రగ్స్ వల్ల వ్యక్తిగతంగా తమకు, సమాజానికి కలిగే నష్టాలను గుర్తించాలని, వాటిని సంపూర్ణంగా నిర్మూలించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై దుబ్బాక సునీల్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై హత్యాయత్నం

ఇచ్చోడ, ఆగస్టు 18: మండల కేంద్రంలోని ఓ బేకరిలో సిగరేట్ ఇవ్వలేదని యువకుడిపై హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసు ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇచ్చోడకు చెందిన సయ్యద్ మినాహజ్ బేకరి దుకాణంలో రాత్రి 11.30 గంటల సమయంలో దుకాణం తెరచి ఉంచి ఫ్లెక్సీలకు సంబంధించిన వెల్డింగ్ పనులు చేస్తున్నాడు. అదే సమయంలో తుమ్మల రితీష్‌రెడ్డి(మతిస్థిమితం సరిగ్గాలేని) యువకుడు బేకరికి వచ్చాడు. సిగరేట్ ఇవ్వమని బేకరి యాజమని షేక్ జావెద్‌ను అడిగాడు సిగరేట్ లేదు వెళ్లిపోమని చెప్పడంతో రితీష్ కౌంటర్‌పై ఉన్న సామాగ్రిని పడేశాడు. ఎందుకు పాడేస్తున్నావ్ అని మినాహజ్ అడుగగా.. రితీష్ అతని తమ్ముడు సతీష్‌రెడ్డికి ఫోన్ చేసి పిలిపించాడు. దుకాణానికి వచ్చిన సతీష్‌రెడ్డి రాళ్లు విసురుతు అతని వెంట తెచ్చుకున్న కత్తిని మినాహజ్ కుడిచెవి భాగంలో పోడవడంతో గాయాల పాలయ్యాడు. ఈ మేరకు ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పోగొట్టుకున్న పర్స్ అందజేత

బోథ్, ఆగస్టు 18: నేరేడిగొండ మండలంలో లకంపూర్ గ్రామానికి చెందిన పెందుర్తి సుజాత అనే ప్రయాణికురాలు నిర్మల్ నుంచి ఎక్కింది. ఆమె లకంపూర్‌లో దిగుతూ హడావుడిలో తన పర్సును బస్సులోనే మరిచిపోయింది. దీంతో దొరికిన పర్సును బస్సులోనే మరిచిపోయింది. దీంతో దొరికిన పర్సును కండక్టర్ బోథ్ ఆర్టీసీ కంట్రోలర్ మల్లెపూల సుదర్శన్‌కు ఇవ్వడం జరిగింది. పర్సు పొగొట్టుకున్న యువతి బోథ్ బస్టాండ్‌కు వచ్చి పర్సు కోసం ఆరాతీయగా కంట్రోలర్ దొరికిన పర్సన్‌ను కండక్టర్ బీర శ్రీదేవి డ్రైవర్ రమేష్‌లతో కలిసి ఆమెకు తిరిగి ఇచ్చారు. నిజాయితీ చాటుకున్న డ్రైవర్, కండక్టర్లను పలువురు అభినందించారు.

పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

బోథ్, ఆగస్టు 18: మండలంలోని నిగ్ని గ్రామానికి చెందిన మట్ట సరస్వతి అనే యువతి ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పోలీసులు తెలిపారు. డబ్బుల విషయమై కుటుంబ సభ్యులు మందలించడంతో ఈమె పురుగుల మందు తాగింది. వెంటనే ఆసుపత్రికి తరలించగా మృతి చెందింది. కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

పొన్నారిలో ఫోన్ దొంగతనం

తాంసి, ఆగస్టు 18: 'అన్న ఒక కాల్ చేయాలి కొంచం ఫోన్ ఇయ్యారా' అని అడిగి తస్కరించిన ఘటన మండలంలోని పొన్నారిలో జరిగింది. ఆదివారం సాయంత్రం పొన్నారి గ్రామానికి చెందిన శివ చరణ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఓ కాల్ చేయాలని చెప్పి స్మార్ట్ ఫోన్ దొంగలించారు. బైక్ పై ఉన్న ఆ దొంగలు ఫోను లాకొని పారిపోతుండగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. పదుల సంఖ్యలో జనం గుమిగుడి ఉన్న సమయంలోనే ఈ సంఘటన జరగడంతో అందరూ ఆశ్చర్యపోయారు. వారు మహారాష్ట్ర వైపు వెళ్లినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. నమ్మించి మోసం చేసిన ఆ దొంగలను పట్టుకొని తగిన శిక్ష వేయాలని మండల వాసులు కోరుతున్నారు.











ముథోల్ మార్కెట్‌లో అందుబాటులో ఉన్న రాఖీలు

నేడే రక్షాబంధన్

● రాఖీల కొనుగోళ్లతో సందడిగా మారిన మార్కెట్

ఆదిలాబాద్ అర్బన్/ ముథోల్, ఆగస్టు 18: అన్నా- చెల్లెళ్ల అనుబంధం.. వారి మధ్యప్రేమానురాగాలకు ప్రతిక గా నిలిచే రక్షాబంధన్ వేడుకలకు సోదరి మ ణులు సిద్ధమవుతున్నారు. తమను అమితం గా అభిమానించే సోదరుల కో సం ప్రత్యేక ంగా రాఖీల కొనుగోళ్లలో తలమునకలవ తున్నారు. పట్టణంలోని ప్రధాన మార్కె ట్లు గత పక్షంరోజులుగా రద్దీగా మారా యి. ఆదివారం రాఖీల కొనుగోళ్లకు మహి ళలు పెద్దఎత్తున పోటెత్తారు. దీంతో వినా యక్‌చౌక్, అంబే ద్కర్‌చౌక్, గాంధీచౌక్, కలెక్టర్ చౌరస్తాలతోపాటు అశోక్‌రోడ్డులోను రాఖీల అమ్మ కాలకు ప్రత్యేకంగా దుకాణాలు వెలిశాయి. వివిధరకా లు, డిజైన్లతో కూడిన రాఖీలు ప్రత్యేకతను చాటాయి. అయితే ఒకప్పు డు స్పంజి, రూపాయల నోట్లతో కూడిన రాఖీలను జనంహుందాగా భా వించేవారు. కానీ ప్రస్తుతం అవిపూర్తిగా కనుమరుగయ్యాయి. నేటితర ం అభిరుచులకు అనుగుణంగా సా ంప్రదాయాన్ని చాటుతూ తయారై న రాఖీలు వేటికవే ఆకట్టుకుంటున్నాయి. రూ.10 నుంచి రూ.100 వర కు వీటి ధర పలుకుతున్నాయి. మరికొందరు తమ సోదరుల కోసం వెండితో తయారైన రాఖీలను కొనుగోలు చేసేందుకు ఉత్సాకత చూ పించారు. ఇక చిన్నారుల కోసం వివిధ థీంలతో తయారైన రాఖీలు వారిని అమితంగా ఆకట్టుకుంటున్నాయి. చోటాభీం, చోటాగణేష్, పో కే మ్యాన్, స్పైడర్ మ్యాన్ లాంటి రాఖీలు మార్కెట్లో సందడి చేస్తున్నాయి. చిన్నారుల కోసం వీటిని కొనుగోలు చేసేందుకు జనం ఉత్సాహం చూప ుతున్నారు. దీంతోవీటి అమ్మకాలు సైతం జోరుగా సాగుతున్నాయి. పం డుగ సామగ్రి, రాఖీల కొనుగోళ్లు, సండే బజార్ కావడంతో పట్టణంలో అంబేద్కర్ చౌక్ నుంచి దేవిచంద్‌చౌక్ వరకు సందడి నెలకొంది.



శ్రావణ పౌర్ణమియే.. రక్షాబంధన్

రాఖీపౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాల్లో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పౌర్ణమి అని పిలుస్తారు. సోదరి, సోదరుల మధ్య ప్రేమను రాగాలకు సూచకగా ఈ పండుగను జరుపుకుంటారు. భారత దేశమంతటా ఈ పండుగను చాలా వైభవంగా జరుపుకుంటా రు. అన్నదమ్ములకు సోదరి రాఖీ కట్టడం ఆనవాయితీ. రాఖీ అనగా రక్షణబంధం. ఇది అన్నచెల్లెలు, అక్కతమ్ముళ్లు జరుపుకునే మహోతకర మైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే రాఖీ. మార్కెట్లో రూపాయి నుంచి 500 వరకు రాఖీలు అందుబాటులో ఉన్నాయి.





ఆదిలాబాద్‌లో రాఖీలు కొనుగోలు చేస్తున్న యువతులు

సగం మంది రైతులకే రుణమాఫీ

● రుణం ఎంత ఉన్నా 2లక్షలు తప్పకుండా మాఫీ చేయాలి ● రైతు భరోసా ఎగ్గొడితే ఊరుకోం
● 23 వరకే ప్రభుత్వానికి డెడ్‌లైన్.. తర్వాత ధర్నా : బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 18: సగం మంది రైతులకే రుణమా ఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చే తులు దులుపుకుంటోందని, ఎన్ని లక్షల రుణం తీసుకున్నా 2లక్షల రుణాన్ని తప్పకుండా మాఫీ చే యాలని నిర్మల్ ఎమ్మెల్యే, బీజే ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నిర్మల్‌లో నిర్వహించిన సమావే శంలో మాట్లాడారు. అర్హులైన రై తులకు రుణమాఫీ చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతు రుణమాఫీకి రూ.49,500 కోట్లు అవస రమవుతాయని అంచనా వేసి బడ్జెట్‌లో 26 వేల కోట్లు కేటాయించారని, చివరికి 17,500 కోట్లు మాత్రమే రిలీజ్ చేసి చేతులు దులు పుకుని పాలాభిషేకం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అర్హులైన రైతులందరికీ 2లక్షలు రుణమాఫీ చేసే వరకు ఊరుకునేది లేదని



మాట్లాడుతున్న బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

స్పష్టం చేశారు. గత ఎన్నికల ప్రచారంలో ఎక్కడికి వెళ్తే అక్కడి దేవుళ్ల మీద ఒట్టు పెట్టుకున్నాడని, ప్రస్తుతం సగం మందికే రుణమాఫీ చేసి మిగితా సగం మంది రైతు ల నోట్లో మట్టి కొట్టారని అన్నారు. ఎకరానికి రూ.15వేల రైతు భరోసా ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారని, జూన్ మాస ం దాటిపోయి రెండు నెలలు కావస్తున్నా రై తు భరోసా ఊసే ఎత్తడం లేదన్నారు. ఇప్ప టికైనా ప్రభుత్వం స్పందించి ఎవరికైతే రుణమాఫీ కాలేదో వారందరి సమాచారం సేకరించి ఈనెల 23లోపు రుణమాఫీ చే యాలని, రైతు భరోసా అందజేయాలని లేద ంటే 23 తరువాత బీజేపీ పార్టీ నిర్మల్ కేం ద్రంగా రైతులతో కలిసి ధర్నాలు, నిరాహార దీక్ష, రాస్తారోకోలు తదితర నిరసన దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశ ంలో ఈజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్ రెడ్డి, మేడిసెమ్మె రాజులతో పాటు బీజేపీ నాయకులు సరికెల గంగన్న, డి.ముత్యంరెడ్డి, సత్యం చంద్రప్రకాష్, శ్రీకాం తొరెడ్డి, ప్రజ్యోతి రావు, ఒడిసెల అర్జున్, ఇస్తారి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ స్ఫూర్తితో రాజ్యాధికారం సాధించాలి

● అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



పాపన్న గౌడ్‌కు నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్



పాపన్న గౌడ్‌కు నివాళులర్పిస్తున్న మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 18: సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ స్ఫూర్తితో రాజ్యాధికారం కోసం పోరాడాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. ఆదివారం కలెక్టర్ సమా వేశ మందిరంలో సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసి రాజ్యాధికారం కోసం పాపన్నగౌడ్ కృషి చేశా రన్నారు. ఆయన కృషి ఫలితంగా రిజర్వేష న్లు లభించాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఐక్యమై రాజ్యాధికారం కోసం కృషి చేయడమే ఆయనకు అసలైన నివాళు లన్నారు. కార్యనిర్వహణ కమిటీ కన్వీనర్ అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ... తెలం గాణ ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు. నిర్మల్‌లో గౌడ కులస్తులకు 5 ఎకరాల భూమి కేటాయించి సంఘ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. వీడీసీలను రద్దు చేసి గ్రామాల్లో బెల్ట్ షాపులను తొలగించాల ని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమ స్యలను పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లాఇన్‌చార్జి వైద్యాధికారి రాజేం దర్, మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి రాజాగౌడ్, దళిత సంఘాల నాయకుడు ముడుసు స త్యనారాయణ, బీసీ సంఘ అధ్యక్షుడు అను ముల భాస్కర్, నాయకులు గోపిగౌడ్, రాజే ందర్ గౌడ్, దశగౌడ్, తదితరులు ఉన్నారు.

పాపన్నగౌడ్‌కు ఘన నివాళులు

సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఆదివారం నిర్మల్‌లో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట గల పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బహుజన హక్కుల కోసం పోరాడిన మహావీరుడు సర్వాయి పా పన్న గౌడ్ అని కొనియాడారు. గౌడ సంఘ సభ్యులు రామాగౌడ్, గణేష్ గౌడ్, రాంనాథ్ గౌడ్, లింగా గౌడ్, పద్మనాభ గౌడ్, తదిత రులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే నివాళులు

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 18: సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. స ర్వాయి పాపన్న స్ఫూర్తితో ముందుకు సాగా లని పిలుపునిచ్చారు. గౌడ సంఘ నాయ కులు పొన్నం నారాయణ గౌడ్, గోపి గౌడ్, రాజేందర్ గౌడ్, సాయినాథ్, ఉదయ్ గౌడ్‌తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఆర్థికసహాయం అందజేసున్న ముథోల్ సర్కిల్ పోలీసుసిబ్బంది

కుటుంబ పోషణ భారమై మహిళ ఆత్మహత్య

● అనాథగా మారిన కూతురు
● పలువురిని కంటతడి పెట్టించిన ఘటన



మేర గంగామణి (ఫైల్)

తానూర్, ఆగస్టు18: కుటుంబ పోషణ భారమై ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన తానూర్ మండలంలోని బేల్‌తరోడా గ్రామంలో ఆది వారం చోటుచేసుకుంది. పదేళ్ల క్రితం భర్త మరణించడం.. ఇప్పుడు మహిళ ఆత్మహత్య చేసుకోవ డంతో కూ తురు అనాథగా మిగిలింది. ఈ ఘటన పలువురిని కంటతడి పెట్టించింది. పోలీసులు, స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం.. తానూర్ మండలంలోని బేల్‌తరోడా గ్రామానికి చెందిన మేర గంగామణి (36) భర్త పదేళ్ల క్రితమే చనిపో యాడు. అప్పటినుంచి తన కూతురుని పోషించుకుంటూ ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడింది. కుటుంబ పోషణభారం కావడంతో గంగామణి మద్యానికి బానిసై శనివారం రాత్రి తాగిన మైకంలో ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకుంది. దీంతో 11 ఏళ్ల కూతురు అనాథగా మిగిలింది. అంత్యక్రి యలకు సైతం డబ్బులు లేకపోవడంతో భిక్షాటన చేయగా వచ్చిన డబ్బు లు, బేల్‌తరోడా గ్రామ యువకులు సోషల్ మీడియా ద్వారా పలువురు ఆర్థికంగా సాయంచేశారు. అలాగే విజయవాడ నేషనల్ లితో ప్రింటర్స్ అ ధినేత వెంకటేశ్వర్‌రావు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. అదేవి ధంగా ముథోల్ సర్కిల్ పరిధిలోని పోలీసుసిబ్బంది రూ.8వేల ఆర్థిక సహా యంతో పాటు, బేల్‌తరోడా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న గజానంద్ రూ. 5వేలు ఆర్థిక సహాయం చేశారు. మృతురాలి అ క్క వనిత ఫిర్యాదు మేర కు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై భానుప్ర సాద్ తెలిపారు.

కనువిందు చేస్తోన్న బ్రహ్మేశ్వర్ జలపాతం

● భారీగా తరలివస్తున్న మండల వాసులు

కుభీర్, ఆగస్టు 18 : బ్రహ్మేశ్వర జలపాతం మండల వాసులకు కను విందు చేస్తోంది. ఇది కుభీర్ మండలానికి ఎనమిది కిలోమీటర్ల దూరం లోని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉంది. ఇక్కడ పురాతనమైన శైవ క్షేత్రం, శివాలయం ఉంది. దీంతో ప్రతి శ్రావణమాసంలో మండలవాసుల తో పాటు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల వాసులు భారీగా తరలివచ్చి శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. ముందుగా పక్కనే గల బ్రహ్మే శ్వర జలపాతంలో పుణ్యస్నానాలను చేసి అక్కడ ఇసుక లింగాలను చేసి పూజించిన అనంతరం శివాలయంలో దేవతామూర్తులకు అభిషేకం, నూ తన వస్త్రాలను సమర్పించి పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటారు. సో మ, శనివారాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపడతారు.



బ్రహ్మేశర జలపాతం



లక్కారంలో మురికి కాలువలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

రూ.8 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు : ఎమ్మెల్యే వెడ్మబొజ్జు

ఉట్నూర్, ఆగస్టు 18: మండలంలోని లక్కారం నుంచి చింతగూడ గ్రా మం వరకు రూ.8కోట్ల నిధులతో డబుల్ రోడ్డు పనులు మంజూరు చేశామ ని త్వరలో పనులు ప్రారంభమవుతాయని ఖానాపూర్ నియోజక వర్గ శాస నసభ్యులు వెడ్మబొజ్జుపటేల్ అన్నారు. ఆదివారం మండలంలోని లక్కారం, వేణునగర్ కాలనీలలో ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ పొద్దుపొడుపు బొజ్జన్న అడుగు పేరుతో మార్నింగ్ వాక్ నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీలలో తిరుగుతు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేక మాట్లాడుతూ కాలనీలలో నెలకొన్న సమస్య లను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు.గతంలో పలు కాలనీలలో మార్నిం గ్‌వాక్ చేస్తూ సమస్యలను తెలుసుకుని ఆ సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. డ్రైనేజీ, సీసీ రోడ్డు సమస్యలను త్వరగా పరిష్క రిం చేలా చర్యలు చేపడతామన్నారు. సుద్దగూడ నుంచి కల్లూరుగూడ వరకు ఇప్పటికే బీటీ రోడ్డు పనులు జరుగుతున్నాయని, మరో రూ.8కోట్లు చింత గూడ రోడ్డుకు మంజూరు చేశామని త్వరలో లక్కారం నుంచి చింతగూడ వరకు డబుల్ రోడ్డును వేస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని చెరువు లను శుద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఖానాపూర్ నియోజక వర్గంలోని గ్రామాల్లో, పట్టణాల్లో, కాలనీల్లో, వాడల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్‌ఖయ్యుం, దూట రాజేశ్వర్, నందం, మక్బుల్, గడ్డంనర్సయ్య, స్వామి, ఖలీమ్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో నేతాజీకి నివాళి

ఉట్నూర్, ఆగస్టు 18: బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ ఆధ్వ ర్యంలో సుభాష్ చంద్రబోస్ వర్థంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్‌చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ మాజీ ఎంపీపీ పంద్రాజైవంత్‌రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రఖ్యాత భారత స్వాతంత్ర సమరయోధుడు, యువతరంలో స్వాతంత్ర్య కాంక్షను రేకెత్తించిన నిత్యాస్ఫూర్తిప్రధాత, సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను హడలెత్తించిన వీరుడు సుభాష్‌చంద్రబోస్ అని కొనియాడారు. అతను జాతీయ ఆజాద్ హింద్ వ్యవస్థాపకుడిగా ప్రసిద్ధి చెందాడని, సుభాష్ చంద్రబోస్ సాధారణ నాయకత్వ నైపుణ్యాలను, ఆకర్షణీయమైన వక్తతో అత్యంత ప్రభావంతమైన స్వాతంత్ర్య సమరయోధుడిగా పరిగణించ బడ్డాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముజీబ్, దుటమహేందర్, సిడాం సోనేరావు, కుర్సెంగ భూమన్న, పెండి ప్రభాకర్, అర్జన్న, తదితరులు పాల్గొన్నారు.



ఉట్నూర్‌లో సుభాష్‌చంద్రబోస్ వర్ధంతి నిర్వహిస్తున్న దృశ్యం

రుణమాఫీపై రైతుల ఆందోళన

● ఆయా మండలాల్లో సీఎం దిష్టిబొమ్మతో శవయాత్ర

బజార్‌హత్నూర్, ఆగస్టు18: ఎన్నికల ప్రచారంలో ప్రతి రైతు కు టుంబానికి అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయలు రుణాన్ని వెంటనే మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం మాట తప్పి తూతూ మంత్రంగానే రుణమాఫీ చేసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కుటుంబాన్ని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించి ఎంత రుణం ఉన్నప్పటికి కుటుంబానికి రెండు లక్షల రూపా యల రుణాన్ని మాఫీ చేస్తామన్న ప్రభుత్వం మాటతప్పి రెండు లక్షల లోపు ఉన్న రైతులకు మాఫీ చేసి చేతులు దులుపుకుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతురాజ్యం రైతు ప్రభుత్వం అని చెప్పు కుంటున్న కాంగ్రెస్ ప్రతి రైతుకు ఎటువంటి షరతు లేకుండా వెంటనే 2లక్షల రూపాయల రుణాన్ని ఖాతాలలో జమ చేయాలని రైతులు తెలిపారు. అకౌంట్‌లలో చిన్న చిన్న పొరాట్లను కూడా వదలకుండా ఆ వంకతో ఎంతో మంది రుణమాఫీకి అర్హత ఉన్నప్పటికి వారికి కాలేదని తెలిపారు. కాగా, మండలంలోని రైతులకు రుణమాఫీ కాపోవడంతో ఆగ్రహం చెందిన రైతన్నలు ఆదివారం మండల కేంద్రంలో రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రైతులు చట్ల వినీల్, విలాస్, సాయన్న, గణేష్, వినాయక్, చంద్రశేఖర్, రమణ,తురాటి భోజన్న, అల్లం శంకర్, నందినరసయ్య, గాండ్లరవి, సుకుదేవ్, తదితరులు పాల్గొన్నారు.



బజార్‌హత్నూర్‌లో శవయాత్ర నిర్వహిస్తున్న రైతులు

● పిప్పల్‌కోటిలో రైతుల నిరసన

భీంపూర్: అర్హులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామంలో ఆదివారం రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని ప్రధాన రోడ్డుపై రాస్తారోకో చేప ట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఈ సందర్భంగా రైతులు విజ్ఞప్తి చేశారు. ఇందులో బీఆర్‌ఎస్ నాయకులు షేక్ అఫ్రోజ్, షేక్ ఇర్షాద్, బీజేపీ నాయకులు స్వామి, మస్కరి హన్మాండ్లు, వెంకటి, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

● రుయ్యాడిలో సీఎం దిష్టిబొమ్మ దహనం

తలమడుగు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులం దరికీ రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి నిబంధనల పేరుతో రైతులకు రుణమాఫీ అందడం లేదని ఆదివారం ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం రుయ్యాడి గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. ఇందులో రైతు లు ప్రవీన్, సుదర్శన్‌రెడ్డి, ధనుంజయ్, మాజీ ఎంపీటీసీ నరసింహులు, మాజీ ఉప సర్పంచ్ భూమన్న, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



పిప్పల్‌కోటిలో నిరసన తెలుపుతున్న రైతులు



రుయ్యాడిలో దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహిస్తున్న రైతులు

'వైద్యురాలిని హత్య చేసిన నిందితులను శిక్షించాలి'

ఇంద్రవెల్లి, ఆగస్టు 18: కోల్‌కత్తాలో వైద్యురాలిని అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను బహిరంగంగా శిక్షించాలని డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్ డిమాండ్ చేశారు. వైద్యురాలి హత్యకు నిర సనగా ఆదివారం రాత్రి అంజి చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేసి నిరసన తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పూర్కా బాపూరావు, మాజీ జడ్పీటీసీ పుష్పలతా, దళిత సంఘాల నాయకులు పరత్ వాగ్ దత్త, సూర్యవంశీ ఉత్తం, మాజీ ఎంపీటీసీ భవలే సత్యానంద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మిర్జా జిలాని బేగ్, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూర్కా చిత్రు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రవెల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీ, దళిత, ప్రజా సంఘాల నాయకులు

● బంగ్లాదేశ్‌లో హింసకు నిరసనగా బంద్

ఉట్నూర్: బంగ్లాదేశ్‌లో మైనార్టీ ప్రజలనైనా హిందువుల పై జరు గుతున్న మారణ హోమానికి నిరసనగా ఆదివారం ఉట్నూర్ హస్నాపూర్‌లో స్వామి వివేకానంద యూత్, అన్నాబావుసాతే యూత్ సభ్యుల ఆధ్వర్యంలో హస్నాపూర్ బంద్ జరిగింది, వీరి పిలుపు మేరకు వ్యాపారులు తమ దుకాణాలను మూసివేసి బందుకు సహకరించారు. ఈ సందర్భంగా హిందు జేఏసీ ఆధ్వర్యంలో గ్రామంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింస పై ప్రపంచ దేశాలు నోరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, వివేకానంద యూత్, అన్నబావుసాతే సభ్యులు పాల్గొన్నారు.



తుడుం దెబ్బ మండల నూతన కమిటీ సభ్యులు

హక్కుల కోసం ఆదివాసీలు పోరాడాల్సిందే

● తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు

ఇంద్రవెల్లి, ఆగస్టు 18: ఆదివాసీలు హక్కుల కోసం పోరాటం చేయాల్సిం దేనని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పూర్కా బాపూరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డు లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షు లు పూర్కా బాపూరావు అధ్యక్షతన నూతన తుడుం దెబ్బ మండల అధ్యక్షునిగా పూర్కా చిత్రును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. మండల అధ్యక్షుడిగా పూర్కా చిత్రు, గౌరవ అధ్యక్షుడిగా జుగ్నాక్ భారత్, ప్రధాన కార్యదర్శిగా సోయం మురహరి, ఉపాధ్యక్షులుగా సోయం వినోద్ కుమార్, కోశాధికారిగా మెస్రం జై రామ్, కార్యనిర్వాహక అధ్య క్షుడిగా మెస్రం భారత్, ఉపాధ్యక్షులుగా రాము, జుగదిరావు, సభ్యులుగా ముఖ దేఉత్తం, చహా కటి మాణక్‌రావు, భీంరావు, ఆత్రం హనుమంతరావు, కుంర భీం రావు, జుగ్నాక్ జాలింషావ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగోబా ఆల య పీఠాధి పతి మెస్రం వెంకటరావు పటేల్, ఆదివాసీ సీనియర్ నాయకులు సిడాం భీం రావు, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు గేడం భారత్, కనక తుకారం, ఆర్కా ఖమ్ము, మెస్రం నాగనాథ్, కోట్నాక్ బారిక్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఏర్పాటు


కుంటాల, ఆగస్టు 18: మండల కేంద్రం కుంటాలలో ఎస్సీ వర్గీకరణ వ్యతి రేక పోరాట సమితిని 30మందితో ఏర్పాటుచేశారు. వర్గీకరణ వ్యతిరేక పోరాట సమి తి మండల అధ్యక్షుడిగా మగ్గిడి దిగంబర్, ఉపాధ్యక్షుడిగా దిగంబర్, భోజన్న, ప్రధానకార్యదర్శిగా రాజ్‌కుమార్, కార్యదర్శిగా జగదీష్ , కోశాధికారిగా గంగాధర్, సలహాదారులు పరుశురాం, డా.నవీన్, గౌరవ అధ్యక్షుడిగా వినోద్, పురుషోత్తం తో పాటు సభ్యులు భీమన్న, సాయిలు, మట్ల కృష్ణ, గౌతం, లక్ష్మణ్ వాడేకర్ బాలు, సలహాదారులు గజ్జారాం, భూషణ్, గంగాధర్‌తోపాటు పలువురిని ఎన్నుకొని సమావేశం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు

బోథ్, ఆగస్టు 18: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో రాత్రిపూట భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండలంలోని ద న్నూరు గ్రామంలో సప్తహా కార్యక్రమాన్ని నిర్వహించగా కౌటా(బి) గ్రామంలోని హనుమాన్ ఆలయంలో భజన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. అంతేగాక శబరి మాత ఆలయంలో పురాణ పఠనం గావిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తు లు ఎడమల ధర్మారెడ్డి, మెరుగు జగదీశ్వర్‌రెడ్డిలు ప్రతిరోజు రాత్రి 10 గంటల వరకు రామాయణ పఠనం గావిస్తున్నారు. మరోవైపు మండలంలోని సోనాల గ్రామంలో రామాలయ ఆవరణలో సీతారామ భజన మండలి ఆధ్వర్యంలో భజ న కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి రామగిరి, శ్రీనివాస్, మధుసూదన్, చిన్నయ్య, నడిపిబాబు, డి.లక్ష్మన్న, నారాయణ, భీమ్‌రావు, చిన్నయ్య, ఆర్.రాజలింగు, తదితరులు ఉన్నారు.



సోనాల రామాలయంలో భజన చేస్తున్న భక్త బృందం




తెప్పోత్సవానికి తరలిన గంగపుత్రులు

నిర్మల్‌కల్చరల్, ఆగస్టు 18: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వ హించనున్న తెలంగాణ గంగ తెప్పోత్సవానికి నిర్మల్ నుంచి గంగపుత్ర సంఘ సభ్యులు తరలివెళ్లారు. హుస్సేన్‌సాగర్ నెక్లెస్ రోడ్డు పీవీ నరసింహారావు విగ్రహం వద్ద గల గంగమ్మ గుడి వద్ద తెప్పోత్సవం జరుగుతుందని గంగపుత్రులు తెలిపారు. వల్లికొండ శ్యామ్, తోకల పోశెట్టి, భోజరాజు, యువరాజ్, జింక సూరి, లక్ష్మీనారాయణ ప్రత్యేక బస్సులో ఉత్సవానికి బయలు దేరారు.



• అద్దె భవనంలో కొనసాగుతున్న మామడలోని గురుకుల పాఠశాల ఇదే..



• కుభీర్‌లోని గురుకుల పాఠశాలలో నిర్వహణ లేక కంపుకొడుతున్న మరుగుదొడ్లు

గురుకులాల్లో వసతుల లేమి!

» మెజార్టీ గురుకులాలకు సొంత భవనాలు కరువు
» అద్దె భవనాల్లో గదుల్లేక విద్యార్థులకు తిప్పలు
» పనిచేయని ఆర్‌వో ప్లాంట్లు.. విద్యార్థులకు అందని శుద్ధ జలం
» ఖానాపూర్ ఎంజేపీ గురుకులంలో ఎమ్మెల్యే తనిఖీలు.. బయటపడిన భోజన నాణ్యతలోని డొల్లతనం
» భోజన నాణ్యత, సౌకర్యాలపై ఎమ్మెల్యే బొజ్జు అసహనం

ఖానాపూర్, ఆగస్టు 18: ప్రైవేట్ ఫీజులను తట్టుకోలేక పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివించేందుకు మొగ్గుచూపుతున్నారు. దీంతో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల తాకిడి పెరిగింది. ప్రతీ గురుకుల పాఠశాలలో ఐదోతరగతి నుంచి మొదలుకొని పదోతరగతి వరకు ప్రతీతరగతిలో విద్యార్థులు హౌస్‌ఫుల్‌గా మారారు. గురుకులాల్లో సీట్ల కోసం ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, మంత్రుల సిఫార్సు లేఖలు తీసుకొని ఆయా గురుకులాల రాష్ట్ర కార్యదర్శుల కార్యాలయాల చుట్టూ విద్యార్థుల తల్లిదండ్రులు తిరుగుతున్న పరిస్థితి నెలకొంది. గురుకుల పాఠశాలల్లో సీట్ల కోసం ఈ విధమైన పోటీ నెలకున్న నేపథ్యంలో గురుకులాల్లో చదివే విద్యార్థుల కోసం అన్నిసౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో గురుకులాలను ఏర్పాటు చేయడంలో చూపించిన ఉత్సాహం వాటిని పర్యవేక్షించడంలో చూపలేదని విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి 8నెలలు కావస్తున్నా గురుకుల పాఠశాలల్లో క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో గురుకులాల్లో సమస్యలు తిష్టవేసి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వేధిస్తున్న తరగతి గదుల కొరత

జిల్లాలో ఎంజేపీ, మైనారిటీ, సోషల్ వెల్ఫేర్, జనరల్ సొసైటీలకు సంబంధించిన 18 గురుకుల పాఠశాలలున్నాయి. రెండు డిగ్రీ కళాశాలలున్నాయి. ఇందులో మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలు ఏడు ఉండగా, ఒక డిగ్రీ కళాశాల ఉంది. సోషల్ వెల్ఫేర్ సంబంధించిన పాఠశాలలు 5 ఉండగా ఒక డిగ్రీ కళాశాల ఉంది. జనరల్ సొసైటీకి చెందిన బాలికల పాఠశాలలో ఒక సోఫీనగర్‌లో ఉంది. మైనారిటీ రెసిడెన్షియల్‌కు సంబంధించిన గురుకుల పాఠశాలలు జిల్లాలో ఐదు ఉన్నాయి. ఈ గురుకులాలలో మెజారిటీ పాఠశాలలకు సొంతభవనాలు లేకపోవడంతో అద్దె భవనాలలో నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. అద్దె భవనాలలో నిర్వహిస్తున్న గురుకులాల్లో సరిపడా గదులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సొంత భవనాలు కాకపోవడంతో విద్యార్థులకు సౌకర్యాలు ఆశించిన స్థాయిలో కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో పాఠశాలలో సుమారు 500 పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండడంతో పాఠశాలల్లో గదుల కొరత తీవ్రంగా వేదిస్తోంది. ఒక్కో గదిలోనే తరగతి గదితోపాటు డార్మెటరీ సైతం నిర్వహిస్తున్నట్లు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చెబుతున్నారు. విద్యార్థుల బట్టలు, పుస్తకాలు, ఇతరత్రా సామగ్రిని అదేగదిలో ఉంచుతూ అదేగదిలో ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తుండడంతో ఇరుకైన గదుల్లో విద్యార్థులు కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. ప్రతీ పాఠశాలలో 500 పైగా విద్యార్థులు ఉన్న నేపథ్యంలో సరిపడా బాత్రూంలు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పాఠశాలలో ఉన్న బాత్రూంలు, మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేక అటువైపు వెళ్తే అవి కంపుకొడుతున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లను, బాత్రూంలను నిర్మాణం చేయడంతోపాటు ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ సరిగా చేయాలని పలువురు విద్యార్థులు చెబుతున్నారు.

పనిచేయని శుద్ధజల యంత్రాలు

జిల్లాలోని పలు గురుకుల పాఠశాలల్లో శుద్ధ జల యంత్రాలు పనిచేయడం లేదని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారు. దీంతో విద్యార్థులకు వాటర్ ప్లాంట్ నుంచి నీటిని సరఫరా చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. విద్యార్థులకు నిరంతరం శుద్ధజలాన్ని సరఫరా చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన ఆర్‌వో ప్లాంట్లు అలంకారప్రాయంగా మారుతుండడంతో నిరంతరం విద్యార్థులకు శుద్ధజలాన్ని అందించాలనే ప్రభుత్వలక్ష్యం నీరుగారిపోతుందని పలువురు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో ఆర్‌వో ప్లాంట్లు పనిచేయకపోవడంతో విద్యార్థులు బయటనీటిని తాగి అనారోగ్యాల పాలవుతున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి గురుకులాల్లో ఏర్పాటుచేసిన ఆర్‌వో ప్లాంట్లను ఉపయోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత కరువు

గురుకులాల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ తరహాలో సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వాలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు పరిస్థితులు భిన్నంగా ఉన్నట్లు నిత్యం ఏదో ఒకచోట బయటపడుతూనే ఉంది. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేయాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతీఏడాది టెండర్లు వేసి భోజనం కోసం కావాల్సిన సరుకుల సరఫరా, కూరగాయల సరఫరా, మాంసాహార సరఫరాతోపాటు అన్ని సరుకులు అందిస్తే వాటిని వండి పట్టేందుకు సైతం వేరువేరుగా కాంట్రాక్టర్లను నియమిస్తూ టెండర్లను పిలుస్తోంది. ఈ టెండర్లను దక్కించుకునేందుకు తక్కువ ధరకు కాంటాక్ట్‌ను తగ్గించుకుంటున్న కాంట్రాక్టర్లు విద్యార్థులకు భోజనం అందించే సమయంలో నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. వారి స్వలాభం కోసం జిల్లావ్యాప్తంగా కొంతమంది కాంట్రాక్టర్లు నాసిరకమైన కూరగాయలను సప్లై చేస్తున్నట్లు చెబుతున్నారు. వంటచేసే సమయంలో సైతం పలువురు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉండడంతో విద్యార్థులకు ఆశించినస్థాయిలో నాణ్యమైన భోజనం దొరడం లేదని తెలుస్తోంది. ఇటీవల ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తనిఖీ చేయడంతో ఆ పాఠశాలలో భోజన నాణ్యతలో డొల్లతనం బయటపడింది. సరైన నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకమైన భోజనం పెట్టడం సరికాదని క్యాటరింగ్ నిర్వాహకులపై సంబంధిత శాఖ అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. అదే పాఠశాలలో విద్యార్థులకు లైట్లు, ఫ్యాన్లు సైతం లేవని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే పరిశీలనలోనే గురుకులాల్లో కల్పిస్తున్న డొల్లతనం బయటపడిన నేపథ్యంలో ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో ప్రక్షాళన చేపట్టాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. క్షేత్రస్థాయిలో గురుకుల పాఠశాలను మరింత బలోపేతం చేసి తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని పలువురు కోరతున్నారు.



ఖానాపూర్‌లోని గురుకులంలో నిరుపయోగంగా ఉన్న ఆర్‌వో ప్లాంట్



ముథోల్ గురుకుల పాఠశాలలోని ఓ బాత్రూంలో లీక్ అవుతున్న నీరు



ఖానాపూర్‌లోని గురుకుల పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే (ఫైల్)



భైంసాలో రోడ్లపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

భైంసాలో భారీ వర్షం

• జలమయమైన లోతట్టు ప్రాంతాలు

భైంసా, ఆగస్టు18: రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాలో ఆదివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఏకధాటిగా రెండు గంటల పాటు కురిసిన భారీ వర్షంతో పట్టణమంతా తడిసి ముద్దయ్యింది. అంతర్గత రోడ్లపై వర్షపు నీరు ఉధృతి ప్రవహించగా రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. మురికి కాలువలు పొంగి ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు అధిక మొత్తంలో నిలిచి చిన్న పాటి చెరువులను తలపించాయి. వరుణుడి కరుణ కోసం ఎదురు చూస్తున్న రైతాంగం భారీ వర్షంతో సంబరపడిపోయింది.



నాందేడ్ క్రాస్ రోడ్డు సమీపంలో నిలిచిన వర్షపు నీరు

వైద్యురాలిపై అత్యాచారం చేసిన

నిందితులను కఠినంగా శిక్షించాలి



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు



ఖానాపూర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న డాక్టర్ అసోసియేషన్ బృందం

ఖానాపూర్,ఆగస్టు18: కోల్‌కతాలో వైద్యురాలిపై అత్యాచారం ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని ఖానాపూర్ డాక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. కోల్‌కతా ఘటనకు నిరసనగా డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఖానాపూర్ పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు వైద్యులతోపాటు మెడికల్ అసోసియేషన్ సభ్యులు ర్యాలీలో పాల్గొని నిరసన వ్యక్తంచేశారు. అనంతరం కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోల్‌కతా వైద్యురాలికి జరిగిన అన్యాయం మరొకరికి జరగకుండా ఉండాలంటే నిందితులకు కఠినంగా శిక్షపడాలని అభిప్రాయపడ్డారు. ఈ ఘటనలో నిందితులకు శిక్షపడే వరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్స్ అసోసియేషన్ ముఖ్యులు డాక్టర్ అనిల్ బాబు, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ కెహెచ్ ఖాన్, డాక్టర్ దినేష్, డాక్టర్ పవన్, డాక్టర్ హరిచరణ్, మెడికల్ అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

నిర్మల్‌కల్చరల్: కోల్‌కతాలో వైద్యురాలి అత్యాచార ఘటనను శనివారం రాత్రి ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుంచి వివేక్ చౌక్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ వైద్యుల భద్రతకు చట్టం చేయాలని ఆసుపత్రులను సేఫ్ జోన్లుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రమేష్, రాంప్రసాద్, హరీష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

కోల్‌కతాలో మహిళా డాక్టర్‌పై అత్యాచారానికి పాల్పడి హత్యచేసిన నిందితులను శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. అధ్యక్షురాలు లక్ష్మీ మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల రక్షణకు మరిన్ని కఠిన చట్టాలు రూపొందించి నేరస్తులను శిక్షించాలని అన్నారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కే. రాజన్న, గంగామణి, లక్ష్మీ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న పీవోడబ్ల్యూ సభ్యులు

ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 18: రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నారాయణ థియేటర్‌లో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గోనె జ్ఞానేశ్వర్ హాజరుకాగా ప్రధాన వక్తగా అయాచితుల లక్ష్మణ్‌రావు హాజరై రక్షాబంధన్ విశిష్టత తెలిపారు. జిల్లా సంఘ సంచాలక్ నూకల విజయ్‌కుమార్, నగర సంచాలక్ ప్రమోద్ చంద్రారెడ్డి, బొద్దుల అశోక్, మంచిర్యాల నాగభూషణం, గంగిశెట్టి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

• బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో..

నిర్మల్‌లోని ఓంశాంతి ప్రజాపిత బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో ఆదివారం రక్షాబంధనం నిర్వహించారు. నిర్మల్ ఇన్‌చార్జి జయ దీదీతో పాటు పలువురు బ్రహ్మకుమారీలు తిలకం దిద్దుతూ రాఖీకట్టారు. ఆత్మ స్మృతి చిహ్నానికి గుర్తు అంటూ రక్షాబంధనం గావించారు. రాఖీ పవిత్రతతకు గుర్తని భగవంతుడి రక్ష ఉండాలని ఆకాంక్షించారు. లలిత, సంధ్యలతో పాటు విద్యాసాగర్, శ్రీనివాస్, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వక్త



రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీ



రిలే నిరాహార దీక్ష చేస్తున్న రైతులు

'ఇథనాల్ పరిశ్రమను అడ్డుకుంటాం'

దిలావర్‌పూర్, ఆగస్టు18: ప్రాణాలు పణంగా పెట్టయినా సరే ఇథనాల్ పరిశ్రమను అడ్డుకుంటామని దిలావర్‌పూర్, గుండంపల్లి రైతులు స్పష్టం చేశారు. ఇథనాల్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 27వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. కన్నతల్లి లాంటి తమ ఊర్లను, పచ్చని పంట భూములను ఇథనాల్ రక్కసి కోరల్లో చిక్కనీయమన్నారు. అవసరమైతే మా ప్రాణాలు అడ్డు పెడతామన్నారు. ఈనెల 25వ తేదీ నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నట్లు వెల్లడించారు. అప్పటికీ దిగిరాక పోతే తమ తడాకా చూపిస్తామన్నారు. రైతులను తక్కువ అంచనా వేయవద్దని హెచ్చరించారు. కేసులతో భయపెడితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ప్రతీ ఇంటి నుంచి పిల్లాపాపలతో రోడ్డు ఎక్కుతామని హెచ్చరించారు.

ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలను పట్టుకున్న రైతులు



రైతులకు పట్టుబడ్డ నిందితులు

దిలావర్‌పూర్, ఆగస్టు18: తరుచూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను చోరీ చేస్తూ రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న దొంగలను ఆదివారం రైతులు చాకచక్యంగా పట్టుకున్నారు. మండలంలోని బన్సపల్లి గ్రామ శివారులో ఉన్న ఎత్తిపోతల పథకం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని రాగి తీగను చోరీ చేసేందుకు ప్రయత్నిస్తున్న భైంసాకు చెందిన దశరథ్, సాయినాథ్‌లను గమనించిన ఆ గ్రామ రైతులు పోల సురేష్, లింగాల మల్లేష్‌లు వారిని చాకచక్యంగా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. రైతులను పోలీసులు అభినందించారు.

కుంటాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కుంటాల, ఆగస్టు 18: 20 సంవత్సరాల క్రితం కుంటాల హైస్కూల్‌లో కలిసి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో ఒకే వేదికపై అందరూ కలుసుకున్నారు. 2004-2005 సంవత్సరంలో తాము చదివిన సమయంలోని జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందంగా గడిపారు. అప్పటి తమ గురువులను సన్మానించారు. ఎక్కడెక్కడో ఉంటున్న పూర్వ విద్యార్థులందరూ ఒకే వేదికపై కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని పలువురు పేర్కొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో 2004-05 బ్యాచ్ విద్యార్థులు